# క్రియ ఆధ్వర్యంలో పిల్లల పండుగ

ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో ‘ క్రియ - స్వచ్ఛంద సంస్థ’ ప్రభుత్వ/ఎయిడెడ్ పాఠశాలలలో ఈ దిగువ కార్యక్రమములు నిర్వహించి, బహుమతులు అందచేయుచున్నది.

## 6 నుండి 10 తరగతులకు

1. ఆంగ్లములో మాట్లాడుట (స్పోకెన్ ఇంగ్లీష్) – ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు గ్రూపుగా ఏర్పడి వారికి ఇష్టమైన ఏదేని సంఘటన లేదా సందర్భము తీసుకుని అందలి పాత్రలు పోషిస్తూ (రోల్ ప్లే) ఆంగ్లములో మాట్లాడవలయును. విద్యార్థులు సంకోచము లేకుండా ఆంగ్లము మాట్లాడుచున్నదీ లేనిదీ పరిశీలింపబడును, గ్రామరు తప్పులకు ప్రాధాన్యత ఉండదు. హిందీలో కూడా మాట్లాడవచ్చు.
2. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారములు, దశాంశములు, భిన్నములు, వర్గములు, ఘనములు, సూత్రములు, చిన్న చిన్న వ్రాత లెక్కలతో కూడిన 50 మార్కుల వ్రాత పరీక్ష. విద్యార్థులందరికీ ఒక నమూనా ప్రశ్నాపత్రము ముందుగా ఇవ్వబడును.
3. ఎవరి సహాయం తీసుకోకుండా విద్యార్థి మాత్రమే వారి పట్టణ/గ్రామ పటము (మాప్) తయారు చేయుట. (ముందుగా తయారు చేసి తీసుకురావలయును)
4. ఏదేని సృజనాత్మక కళా నిర్మాణం లేదా నమూనా తయారు చేసి ప్రదర్శించుట. తక్కువ ఖర్చుతో స్థానికముగా లభ్యమగు సామగ్రితో నమూనాలు తయారు చేయవలయును. (ముందుగా తయారు చేసి తీసుకురావలయును). స్టాంపులు మరియు నాణెముల సేకరణ - మొదలగు వాటిని కూడా ప్రదర్శించవచ్చు.
5. పాఠశాల గ్రంథాలయంలో విద్యార్థి చదివిన ఏదేని పుస్తకముపై సుమారు 3 నిమిషాలు మాట్లాడుట.
6. ఒక సైన్స్ ప్రయోగం చేసి వివరించుట.
7. పాటలు పాడుట – బృందగానములు అనుమతింపబడవు. దేశభక్తి గీతములు, అభ్యుదయ గీతములు, పిల్లల కోసం ఉద్దేశింపబడిన గీతములు పాడవచ్చు. సినిమా పాటలు పాడాలనుకుంటే మంచి అర్థం కలిగినవై ఉండవలయును.
8. ఆటలు : పరుగు పందెము – ప్రతి తరగతిలో బాలికలకు, బాలురకు విడివిడిగా ఉండును. మరియు 6, 7 తరగతులు జూనియర్ విభాగముగా మరియు 8,9,10 తరగతులు సీనియర్ విభాగముగా బాలబాలికలకు విడి విడిగా ఏదేని ఒక టీం ఈవెంట్ (వాలీబాల్, ఖో ఖో, త్రోబాల్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్ మొదలుగునవి)
9. చిత్రలేఖనం (డ్రాయింగ్) – అవసరమైన తెల్ల కాగితం, రంగు పెన్సిల్లు లేదా రంగులు, బ్రష్ మొదలగు సామాగ్రి పిల్లలు తెచ్చుకోవలయును.
10. కంప్యూటర్ నైపుణ్యాలు – 6 మరియు 7 తరగతులకు ‘పెయింట్ బ్రష్,’ 8,9, మరియు 10 తరగతులకు ‘పవర్ పాయింట్ ప్రజంటేషన్’ (కంప్యూటర్ బోధన ఉన్న సక్సెస్ పాఠశాలలకు మాత్రమే)

11. సాంస్కృతిక అంశములు : నాటికలు, ఏకాంకికలు, ఏకపాత్రాభినయం, మిమిక్రి, జానపద లేదా శాస్త్రీయ నృత్యం మొదలగునవి. ఈ అంశములు మన సంస్కృతి, సంప్రదాయములను ప్రతిబింబించేటట్లు ఉండవలయును.

ఇతర వివరములకు : ఎస్.ఎస్.ఆర్. జగన్నాధ రావు, కార్యదర్శి, క్రియ – 98853 53033